# చిత్రమాలిక

## పంతులు-శాస్త్రి

### ఆశ్చర్యాంతం

సామాన్యంగా సాయంకాలం ఆఫీసు నుండి ఇంటికి రాగానే కాఫీ ఫలహారమూ ముగించుకుని, ఎటో తిరగడానికి పోవడం అలవాటు నాకూ రాధాకృష్ణకూను. అతని ఇల్లు మా వీధిలోనే చివరను ఉంది. అయినా అతనే నాకంటె ముందు తయారయేవాడు. ఇద్దరమూ ఒక్క క్షణం ఎటు వెళ్దాము అంటే ఎటు వెళ్దామనీ, నీయిష్టమంటే నీ యిష్టమనీ అంటూ బయలుదేరే వాళ్ళం. తిరిగి ఏ ఎనిమిది గంటల ప్రాంతంలోనో ఇంటికి చేరుకొనేవాళ్ళం - ఉదయం నేను లేచేసరికే ఏడు దాటుతుంది. తరవాత కాలకృత్యాలు నిర్వహించుకొని, ఒక మారూ బజారుకి తిరిగివచ్చి, దినపత్రిక చూసేసరికల్లా ఆఫీసువేళ అయిపోయేది. తరవాత రోజంతా ఆఫీసులో శరీరమూ మనస్సూ కూడా మనవి కాకుండా యంత్రవతుగా పని చెయ్యాలి. సాయంకాలం తిరిగీ, ఆ గంటన్నర, రెండుగంటల కాలమే రోజంతటికీ నిజమైనదీ సార్థకమయినదీ అనుకొనేవాళ్ళం - ఆ సమయంలో జీవితంలో ఎన్నో ఆశాభంగాల నెదుర్కొని, ఎలాగో గుమాస్తా పనితో జీవిక వెళ్ళబుచ్చుతున్న గుమాస్తాలమనే స్ఫురణే మాకుండదు. మేము చర్చించే విషయాలు జగన్మిథ్యావాదం మొదలు, పరమాణ్వస్త్రాల వరకూ, ప్రబంధ కవిత్వం మొదలు నేటి సినీమాలలోని పద ప్రయోగ సారస్యంవరకూ, రాజకీయాల్లోని పట్టీలు టోపీలు మొదలు, బూజుపట్టిన సంప్రదాయాలమీద దండయాత్ర వరకూ - వ్యాపించి ఉండేవి - ఏది ఏమయినా ఆఫీసులు ఫైళ్లు వీటికి సంబంధించిన గొడవ మాత్రం వచ్చేదికాదు - అంతేకాదు, మా అభిప్రాయాలు ఎంతో విలువయినవన్నట్లు, ఎదుటి మనిషిని వాదించి ఒప్పించినంతలో ప్రపంచం అంతటిలో మన అభిప్రాయాలు పాదుకొనిపోయినట్టే అనిపించేది. ఒక్కొక్క నాడు చాలా తీవ్రంగా వాదించుకొనే వాళ్ళం కూడా. మాతో ఖర్మంచాలక పొరపాటున ఒక్క డెవరయినా వచ్చినా మరెన్నడూ వచ్చేవారు కాదు. ఇలా నలుగురికీ దూరంగా మే మిద్దరమూ తిరగడమూ కొందరి తీవ్ర విమర్శనలకు పాత్రమయేది కాని, మేము ఉపేక్ష వహించడంవల్ల క్రమంగా ఆ ఓపిక విమర్శకులకు తగ్గిపోయింది. మొత్తానికి మా యిద్దరినీ సంస్కరించి సంఘంలో కలపాలనే ప్రయత్నం మానేశారు ఇతర మిత్రులు - నిజానికి మే మిద్దరమూ కలిసి మెలిసి తిరిగినా మా అభిరుచులు ఒకటి కావు. నేను కథలూ అవీ రాయడం మాట అటుంచి నాకు పూర్వ కవిత్వంమీద, అప్పటి వైభవాన్ని పొగడుకోడం అంటేనూ ఇష్టంలేదు. రాధాకృష్ణ నాకు పూర్తిగా వ్యతిరేకం-అతని బుర్రలో ఎవరో చిరస్థాయిగా ఉండే నమ్మకొన్ని ప్రవేశపెట్టేరు, ఏ విజయవిలాసంతోనో తెలుగులో రసవంతమయిన కావ్యమే మరి రాలేదని - అలాగే అతను పద్యాలు బాగా మునపటి నాటకాల ధోరణిలో పాడతాడు, ఒక మాదిరిగా సినీమా పాటలుకూడా అనగలడు. అతను పాడితే నాకు వినడానికి ఇష్టమే - కాని, నిజానికి ఇందులో పెద్ద సంగీతం ఏముంది. మంచి మాటలను శ్రావ్యమైన గొంతుతో వినడమే నా సంగీతం, ఇదే ఏదయినా వయొలిన్, వీణవంటి వాద్యాలమీద పలికిస్తే ఇందులోని అసలు సత్తా తెలిసిపోతుంది—అనేవాణ్ణి కొంత వరకు అతన్ని రెచ్చగొట్టాలనే - అతనికి శాస్త్రీయ సంగీతం అందులో ముఖ్యంగా పెద్ద విద్వాంసులు గాత్రానపాడే సంగీతం కంటే హాస్యాస్పదమయిన విషయం ఇంకొకటి ఉండదు. వాళ్ళు చేసే వికారాలన్నీ మహా చక్కగా అభినయించి చెప్పేవాడు. వాళ్ల వికారాలజోలి నీకెందుకు రేడియోలో విని ఆనందించినట్టు ఆనందించకూడదా అనే వాణ్ణి. రేడియోలోనూ ఈ తరెనా నా ఖర్మమేనా, ఏ సినీమా పాటలువచ్చే కేంద్రమయినా పెట్టుకొని వినకూడదా, మధ్య మధ్యను ఆ ఎడ్వర్టయిజుమెంట్ల బాధయినా పడొచ్చునుగానీ, ఈ శాస్త్రీయ సంగీతాన్ని అనుభవించలేం అనేవాడు.

ఎంత వాదించుకొన్నా ఆతన్మయత్వమే ఎంతో హాయిగా ఉండేది—ఇటువంటి పరిస్థితిలో వాడికి తప్పనిసరిగా బదిలీఅయింది. నాది బదిలీలకు అవకాశంలేని మ్యునిసిపాలిటీ ఉద్యోగం. మొదట్లో కొన్నాళ్లు ఉత్సాహంగా ఉత్తరాలు రాసుకొన్నాం మాట్లాడుకొన్నట్టే. కాని క్రమంగా కవర్లు, ఇన్‌లెండు లెటర్లుగానూ, కార్డులుగానూ మారి అసలే కనబడకుండా పోయేయి.

అతను వెళ్లిపోయినదగ్గరనుండి నాసాయంకాలం కార్యక్రమం ఒక పద్ధతి అంటూ లేకుండా అయిపోయింది. ఒకొకనాడు ఇంట్లోనే కూర్చునేవాణ్ణి రేడియోవింటూ - వీలయినప్పుడల్లా ఏదో బజారుపని కల్పించుకొని బయలుదేరేవాణ్ణి. ఎప్పుడయినా వాతా


ఉచిత బహుమానం !



నం. 501 తలనూనె వుపయోగించువారి జుట్టు విరివిగా పొడుగుగా అందముగా తుమ్మెదవలె యుండును.
ఒకసీసా రు. 2-8-0; 3సీసాలు రు. 6-8-0
ఒకొక్క బాటిలు కొనువారికి 15 సం॥ గ్యారంటితో పని చేయు రిష్టువాచి, ఒక కొత్త బంగారు వుంగరం బహుమానం యివ్వబడును. 8 సీసాలు ఒక్క సారికొన్నవారికి నాల్గు రిష్టువాచీలు, 4 వుంగరములు బహుమానం. ఇందులో ఏది వచ్చకున్నా ధరవాపస్
Saniyasi Ayurvedic Pharmacy,
(A.P.M.) P. B. 1397, Delhi.

కరణం బాగుండి కొంచెం [illegible] ఉన్నా నాకు కొంతసేపు తిరగడానికి వెళ్ళాల్సి, గాని వెనకటి అంతదూరమూ వెళ్ళడం లేదు, వెళ్ళి ఎక్కడా కూర్చోడమూ లేదు. చిన్నగా ఏదో పని ఉన్నట్టు కొంతసేపు వెళ్ళడం, ఎక్కడో ఓచోట గిరుక్కున తిరిగి రావడమున్నూ — ఇటీవల క్లబ్బుకి కూడా అడపా తడపా వెళ్ళి ఒక గంటసేపు బాతాఖానీ వేసి వస్తున్నాను.

ఆ వేళ నేను లోపల ప్రవేశించేసరికల్లా ఏదో చర్చ వినిపిస్తోంది. బ్రిడ్జి ఆటలో ఎవరెవరు ఎలా తప్పు ఆడిందీ మాటకుంతరావు వివరిస్తున్నా డనుకున్నాను. అందరూ అతను బాగా ఆడతా డంటారు. కాని, అతని పార్టీ తరుచు ఓడిపోడమే మామూలు. [illegible] లో పాలిటిక్సుకంటే యోగ్యులు లేరు—అందరికీ అయిష్టంగా ఉన్నా, మంచి ఆటగాడు. నిత్యమూ వచ్చేవాళ్ళు వాళ్ళని కొంచెం తో భరిస్తారు. కాని, ఆ రోజు మాత్రం చర్చ పేకాటకి సంబంధించినదిగా వినబడలేదు. అంతే కాదు, ఒకే మాట వినిపిస్తున్న రెండు మూడు గొంతుకలలోనూ రాధాకృష్ణ గొంతు స్పష్టంగా వినిపిస్తోంది. ఏదో చెప్పలేని ఆనందం కలిగింది, అనుకోకుండా అతనలా రావడం! ఎలాగో ఇద్దరం బైటపడి వెనుకటి పద్ధతిని కొంతసేపు తిరిగి రావాలనుకున్నాను.

నేను బాగా దగ్గరగా వెళ్ళాను. మాటలు బాగా స్పష్టంగా వినిపిస్తున్నాయి— ఒకటి [illegible] చర్చనీయాంశం కనుక ఏమిటో తెలిసిపోయి, లోపలికి వెళ్ళడమా మానడమా అన్న సందేహం పుట్టింది.

బైట వరండాలో చీకటిగా ఉంది. కొంచెం చలిగా ఉండడంచేత వరండాలో ఎవ్వరూ లేరు. అక్కడ ఉన్న ఒక బెంచీ మీద కూర్చున్నాను. ఇతరులు అనుకొనే మాటలు వాళ్ళకు తెలియకుండా వినడం తప్పే కావచ్చును. కాని, వాళ్ళవి ఏవీ రహస్యం అన్న దృష్టితో మాట్లాడ్డం లేదు. కాక మనుషులను గురించి, మన పనులను గురించి ఇతరులు ఎలా భరిస్తున్నదీ తెలుసుకోగలగడమూ కొన్ని విధాల మంచిదే.

ఆ సాయంత్రమే వచ్చిన పత్రికలో నా





'అనాసిన్' నాలుగు మందులయొక్క వైజ్ఞానిక మిశ్రమము ఇది నరముల ముఖ్య స్థానములందు తీవ్రమైన మిశ్రమచర్యను జరిపి, నొప్పి, తలనొప్పి, జలుబులు, జ్వరం, పన్నునొప్పి మరియు కండరాల నొప్పులనుండి శీఘ్రవిముక్తిని కలిగించును.

1. క్వినైన్: అధిక శక్తి నిచ్చు మరియు జ్వరనివారణ మొనర్చు గుణాలకు ప్రఖ్యాతి గాంచినది, జ్వరాన్ని తగ్గించడంలో మిక్కిలి శక్తిగలది.
2. కఫీన్: బలహీనానికి మరియు చిక్కిపోయినందులకు తగిన ఔషధమని విరివిగా వాడబడుచున్నది.
3. ఫినాసిటిన్: తీవ్రమైన బాధా నివారణి జ్వర నివారణియని ఖ్యాతిచెందినది.
4. అసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్: తలనొప్పి మరియు అలాంటి బాధలను పోగొట్టుటకు మిగుల ఉపయుక్తమైనది.




ఈ నాలుగు మందులు సరిగ్గా వైద్యునియొక్క ఔషధయోగము వలె పనిచేయును 'అనాసిన్' గుండెకు హాని కలిగించదు లేక కడుపును అవకతవక చేయదు. నొప్పి, తలనొప్పి జలుబులు, పన్నునొప్పి మరియు కండరాల నొప్పులనుండి శీఘ్రంగా సురక్షితమైన మరియు రూఢియైన విముక్తికొరకు ఎల్లప్పుడూ 'అనాసిన్'నే వాడండి.

లక్షలాది మందికి బాధావిముక్తిని కలిగించును

## ★ చిత్రమాలిక ★

కథ ఉన్నట్టుంది. పోస్టులో రాతు వచ్చే సరికి మరి రెండు మూడు రోజులు పడు తుంది. ఆ కథకు సంబంధించిన చర్చ జరుగుతున్నది లోపల.

వాళ్ల మాటలవల్ల కథ ఏమిటో తెలిసి పోయింది. పేరు "ఆశాకిరణం"—ఒక రచయిత దుర్భరమయిన దారిద్ర్యాన్ని అనుభవించి చివరికినిరాశతో ఆత్మహత్యకు సన్నద్ధమవుతున్న సమయంలో, అదివరకు అతను ఆశ విడిచిపెట్టుకొన్న ఒక రచన బాపతు ప్రతిఫలం మనియార్డరు పట్టుకొని పోస్టుమేన్ వస్తాడు. అతను ఉల్లాసంగా హోటలుకి బయలుదేరతాడు. కథ చిన్నదే-అయితే అందులో చిట్టచివరి ఘడియల్లో రచయిత పడే ఆవేదననీ, శాశ్వతత్వానికి అర్రులు చాచి ఏమీ కాకుండా అర్థాంతరంగా జీవితాన్ని స్వయంగా తుద ముట్టించుకోవలసిన పరిస్థితిలో అతని భావస్రవంతినీ ఒక మాదిరిగా బాగానే చిత్రించానని పించింది. ఒకనాడు రాత్రి పన్నెండు గంటల ప్రాంతంలో మెలకువ వచ్చి, మరి నిద్రపట్టక కూర్చొని తెల్లవారుజాము మూడు గంటలవరకూ రాసేను. తరువాత కొంత కాలం ఆ రచనమీద నమ్మకం చాలక ఏ పత్రికకీ పంపలేదు. పంపికూడా చాలా కాలం కావడాన ఇంక తిరిగి వస్తుందేమో అనుకొనే స్థితిలో అచ్చయిందన్న మాట.




HVM. 258-50

లోపలి చర్చలో చిన్న చిన్న అభిప్రాయ భేదాలున్నప్పటికీ మొత్తానికి తేలిన సారాంశం ఏమిటీ అంటే, ఇందరి తరఫున వకాల్తా పుచ్చుకొని హనుమంతరావు గట్టిగా అన్నాడు. కథలో కేవలం ఒక పరిస్థితిలో ఒక పాత్ర మనస్తత్వ చిత్రణం గనక కథాసంవిధానం గురించీ, సంఘటనలగురించీ ఏమీ ఆలోచించడానికి లేదు. అయితే కథలో మొదటినుండీ విషాదాంతపు కళే గోచరిస్తుంది. అటువంటిది చిట్టచివరికి, మనియార్డరుతో పోస్టుమేన్ రావడమనేది, రచయిత మహాగొప్ప Surprise ending (ఆశ్చర్యకరమయిన ముగింపు) అనుకుని ఉంటాడు. కాని, అందువల్ల కథలోని మొదటి భాగపు గాంభీర్యం కుంటుపడింది. పాఠకులలో కలగవలసిన సానుభూతి కలగదు; అంతవరకు కలిగినది కూడా పోతుంది. అంతేకాదు, ఆనాడు మనియార్డరు వచ్చినంత మాత్రంలో పెద్ద విశేషం ఏముంది? ఆ డబ్బు కాస్తా అయిపోయిందగ్గరనుండీ మళ్ళీ మామూలు దేవురింపే కదూ? ఇదే, నయ్యా! మనవాళ్ళు శిల్పమనీ, మనస్తత్వ చిత్రణమనీ, ఏదో కబుర్లు చెప్పి ఇలాగే పప్పులో కాలు వేస్తుంటారు. చివరికి ఏదో మెలిక తీసుకొని వచ్చేమనే గాని, అందుమూలంగా మొదటిదానిలోని సారమంతా ఎలా చెడిందో చూడరు.

బైటకూర్చున్న నాకు హనుమంతరావు మాటలు నిజమే నేమో అనిపించాయి ఆ క్షణానికి - ఆ కథను ప్రకటనకి పంపించక పోయివుండినా బాగుండు నేమో అనికూడా తోచింది —

లోపలనుండి వినిపించే రాధాకృష్ణమాటలతో నా ఆలోచనలకి అంతరాయం కలిగింది - అతనిధోరణి చాలాసేపు సాగింది. అదంతా ఇప్పుడు నాకు సరిగా జ్ఞాపకం రాదు, కాని విషయం ఇది:

సరేనయ్యా, హనుమంతరావు! నువ్వన్నట్టే అనుకుందాం - చివరకు అతను చచ్చిపోయే

## అన్యాయం

ఇద్దరు కుఱ్రాళ్లు అల్లరి చేశారు. పంతులు గారు కోప్పడి, 'ఎవడి పేరు వాడు వందసార్లు రాసి చూపించండి' అన్నారు.

పది నిముషాలయ్యాక, హఠాత్తుగా ఒకడు లేచి, "అన్యాయం. నా చేత 50 సార్లే రాయించాలండి" అన్నాడు.

"ఏం? ఎంచేత?"

"నా పేరు సుబ్రహ్మణ్యేశ్వర శర్మ అయితే వాడి పేరు ఉత్త రామారావేనండి."

డన్నందువల్లమాత్రం విశేషం యేముంది? నీలెక్కను చూస్తే, కథలోగాని, నాటకంలోగాని మధ్యలోవచ్చిన కష్టాలకి వ్యక్తులు చచ్చిపోడమే సబబు అంటావు - ప్రపంచములో ఆవిధంగా జరగవచ్చు-మనంనిత్యమూ బజారుకీ ఆఫీసుకీ వెళ్ళివస్తున్నాము - ఏదో చిన్న విశేషం ఉంటేనే చెప్పుకుంటాం - ఏమీలేందే రాయడం దేనికి?

ఉండు, మరి నన్ను చెప్పనీ - వాస్తవికత అంటావు - వాస్తవికంగా మాత్రం యెన్ని మనం అనుకోని సంఘటనలు తటస్థించడం లేదు. అంచేత అవి ఎప్పుడూ అలా తటస్థిస్తాయని సిద్ధాంతంకాదు గాని, అటువంటి విశేష పరిస్థితులనే చెప్పుకోవడంలో, వినడంలో చదవడంలో ఆనందం ఉంది —

మామూలుగా పత్రికలలో హత్యల గురించీ నేరాలగురించీ వార్తలు పడుతూవుంటాయి-అవి అందరి కళ్లయెదుట వాస్తవంగా జరిగినవే. వాటినిగురించి మనకి అట్టే కుతూహలం కలగదు - అమ్మమ్మ కథల్లోని రాజకుమారుడుకానీ, నవలలు నాటకాలలోని నాయకులుకానీ, అపరాధ పరిశోధకులుగానీ, ఎంతటి ఇరుకు పరిస్థితులలోపడి, అతిక్లిష్టమయిన సమస్యలతో కొట్టుకొని చివరకు బైటపడితే అంత తృప్తిగా వుంటుంది —

అంచేత ఆశ్చర్యకరమైన సంఘటనలు జరుగుతూ నేవుంటాయి; విషాదాంతంకానీ, మోదాంతంగానీ, ఒక రచన అశ్చర్యాంతమయినంతమాత్రాన అప్రశస్తం కానక్కరలేదు. రచనలేకాదు, జీవితాలూ అంతే. కొన్ని కొన్ని మెలికలు తిరిగిన నదిలాగ ఎన్నో మార్పులను పొందుతాయి; మొదట్లో గొప్పగా వుండి, చివరకు సన్నబడిన నదులూ ఉంటాయి; క్రమక్రమంగా పెరిగిసముద్రం చేరుకునేవేళకు విశాలంగా ఉండే నదులూ ఉంటాయి —

ఇలా మనం మనుష్యులకూ వస్తువులకూ చెందకుండా ఏదో చర్చిస్తే మనవాళ్ళకు విసుగ్గా ఉన్నట్టుంది. కథగురించి చర్చ ఆరంభమయింది గనక నేనూఒకకథ చెప్తాను. దీనిని మీరు కథ అనండి, నిజమనండి మీ యిష్టం —

అవి మావాళ్లు నన్ను పెళ్లిచేసుకోమని వేధిస్తున్న రోజులు — వాళ్ళకి వొక సంబంధం బాగా నచ్చింది. అందువల్లనే ఏమో నాకంతగా నచ్చలేదు - సరే, యిల్లు విడిచి పారిపోయాను - నా స్నేహితుడి బావమరిది ఒకతను మంచి ఉద్యోగంలో వున్నవాడు ఆయనమూలంగా అట్టే శ్రమ లేకుండా నే ఉద్యోగం దొరికింది —

ఒకనాడు నేను బస్సులో వెళ్తూండగా మా సహాధ్యాయి సుబ్బారావు కనిపించాడు. నే నతన్ని చూసేనుగాని, అతను నన్ను చూడలేదు. ఎంత గోల పెట్టినా బస్సుస్టాపు వరకూ ఆపాడుకాదు బస్సు—దిగి నేను వెళ్ళేసరికి అతను ఎటు వెళ్ళిపోయేడో కనబడలేదు.

సుబ్బారావంటే మా క్లాసంతటికీ చాలా తెలివయినవాడు. అంత తెలివయినవాళ్లు చాలా కొద్దిమందే ఉంటారు. అయితేం, అతడికి పై చదువులు చదవడానికి బోలెడు అనర్హతాలక్షణాలున్నాయి. అయిదేసిమార్లు పరీక్షలు తప్పి పాసయినవాళ్లు, అతనివంటి వాడిమీద అధికారులుగా అజమాయిషీ చేస్తున్నారు. ఇంతకీ అతనికి ఆ ఉద్యోగం మటుకు దొరికితే కదా—

తరవాత ఎలాగయితేనేం, తెలిసింది, అతను ఉద్యోగంకోసమే. తిరుగుతున్నాడనీ, తనమీద ఆధారపడిన ఒక స్త్రీ కూడా ఉందనీ—అతనిబస మాత్రం ఎక్కడో వివరంగా తెలియలేదు.

మా అన్నయ్య మా నాన్నగారికి బోధపరచి, పెళ్లి ప్రయత్నాలు విరమింపజేసి, నన్ను ఆ ఉద్యోగం విడిచిపెట్టి, కాలేజీలో ఎమ్. ఏ. క్లాసులో ప్రవేశించమని రాస్తూ డబ్బు పంపించాడు. అసలు ఉద్యోగంలో ప్రవేశించడంలో నా ఉద్దేశం డబ్బు మిగిల్చి ఎమ్. ఏ. చదవాలనే—

అంతలో హనుమంతరావు అడ్డు తగిలేడు-'మరింకేముంది, నువ్వు విడిచిపెట్టిన ఉద్యోగాన్ని వాడికి ఇప్పించేవు, అంతేనా? నీ కష్టాడు ఆ విధంగా మీ అన్నయ్యదగ్గర నుండి ఉత్తరం రాకపోతే ఏ మయ్యేది?"

వచ్చిన ఉత్తరం రాకపోడం ఎలాగో నాకు పనితొందరలో తెలియలేదుగాని, వాడు మా ఆఫీసు మానేజరువద్ద కూడా ప్రాధేయపడ్డాట్ట, ఉద్యోగంకోసం—సరే నువ్వు చెప్పినట్టు, ఆ ఉద్యోగం ఇటు నేను వదులుకోడమూ అటు వాడికి ఆర్డరు వేయించడమూ జరిగింది. వాడి తెలివి తేటలను గురించి, పరిస్థితినిగూర్చి చెప్పిన మీదట మేనేజరు తన దృష్టిలో ఉన్న ఇంకొక మనిషినిగురించి పట్టుపట్టలేదు. అంతా అనుకొన్నట్టే జరిగింది.

నేనిదంతా వాడికి ఒక సర్ప్రైజుగా చేద్దామని—ఆఫీసులో అదివరకు వాడిచ్చిన అప్లికేషను కాగితం ఉండనే ఉంది. ఆర్డరు వేయించి, పట్టుకొని బయలు దేరేను. చిన్నప్పుడు విన్న కుచేలుడి పాతంలోని సంగతి జ్ఞాపకం తెచ్చుకొని, రెండు ఏపిల్ పళ్ళూ రెండు బత్తాయి కాయిలూ పట్టుకొని బయలు దేరేను—ఈ లోగా మరొక ఉమ్మడి స్నేహితుడిమూలంగా వాడి బస ఎక్కడో తెలిసింది లెండి.


కాశ్మీర్ శాలువ రు. 2/8'




96" × 54" పైజా ధర రు. 2/8- పోస్టేజి రు. 1/2. పరిమితంగా ఉన్నవి. నేడే వ్రాయండి.

GENERAL SUPPLY CO,
P. B. 1360, (A. P. M.) Delhi.







రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంలో గవర్నర్ శ్రీ త్రివేది అల్పాహారవిందు చేశారు.

## ★ చిత్రమాలిక ★

హనుమంతరావు మళ్ళీ అడ్డు తగిలేడు-'ఇవాళ ఈ గొడవ మూలంగా మన బ్రిడ్జి వెనకబడింది. తీరా నువ్వు వెళ్ళేసరికి అతనికప్పుడే ఇంకొక ఉద్యోగం దొరికింది—ఇదేనా నువ్వు ఏదో పెద్ద ఆశ్చర్యాంతంగా చెప్పబోతున్నావు.

కథ అయితే నువ్వు చెప్పినదీ ఒక పద్ధతే-కాని, నేను నిజమనుకొని చెప్తున్నాను కదూ, అంచేత ఏదో ఒక్క విధంగానే తప్ప, జరగడానికి వీలున్న అన్ని విధాలుగానూ జరగదు—

"సరే అయితే మరి మమ్మల్ని చంపక నువ్వు యథార్థంగా జరిగిందనేదేదో చెప్పు వేగంగా."

మిమ్మల్ని చంపడం కాదుగాని, ఇదే అలవాటు ఉన్న కథకుడయితే చాలా వర్ణించవలసిన ఘట్టం - నేను వెళ్ళి తలుపు వద్ద పిలిచాను. ఎవరూ పలకలేదు-తలబోతే లోనికి తెరుచుకుంది - మరింకేముంది, వాళ్లిద్దరూ పడిఉన్నారు - మధ్యను ఎర్ర లేబిలు గల పాయిజన్ సీసా ఉంది - సీసాకింద వాళ్ళిద్దరి సంతకాలతోనూ ఉన్న ఉత్తరం ఉంది - తాము ఈ లోకం విడిచి ఎందుకు వెళ్ళిపోవలసి వచ్చిందో వివరంగా రాశారు.

నేను వాడికి ఆశ్చర్యం కలిగించాలనుకొని వాడి ఉద్యోగపు ఆర్డరు చేతిలో పెట్టి, వాడు చదువుకొనేటప్పుడు వాడి కళ్ళలోని కృతజ్ఞతనూ ఉత్సాహాన్నీ చూడాలని అనుకొన్నాను కాని, వాడి అంతిమ లేఖని కన్నీళ్లతో చదువుకోవలసి వచ్చింది - నేను దారిలో కాఫీతాగడానికి పళ్ళు కొనడానికి వ్యయంచేసిన కాలమూ, రిక్షాలో కాక నడిచివెళ్ళడంవల్ల జరిగిన ఆలస్యమూ - ఇవి లేకపోయినా వేళకు అడ్డుపడిఉందునేమో అనిపించింది - అదివరకు దగ్గరవాళ్లు పోవడం వల్ల కలిగే బాధ తెలిసినా, అనుకోకుండా ఎలక్ట్రిక్ షాకులా తగిలిన ఆ బాధతో కొంతసేపు అలా చలనం లేకుండా అక్కడే కూలబడి ఉండిపోయేను.

ఈ మారు హనుమంతరావుకంటె ఇతరులు ముందు మాట్లాడేరు: "ఇదంతా నిజమేనా? ఏదయినా కథని నీ కన్వయించుకొని చెప్తున్నావా? అలా అయితే వాళ్లనే కాదు, నిన్నుకూడా పిటీ చెయ్యాలి—ఉద్యోగం దొరకడం ఆలస్యం అయినంతలో ఆత్మహత్యేనా?"

మళ్లీ రాధాకృష్ణ అందుకున్నాడు—"ఆ ఆలస్యానికి అంతంటూ ఉంటేకదూ, అప్పటికప్పుడే వారంరోజులాయి, మంచి నీళ్లు తాగి ఉంటున్నారట. అలాగే మెల్లి మెళ్ళపట్నం ఈచివరనుండి ఆచివరవరకూ నడిచేవాడట. ఆత్మహత్య చేసుకోకపోయినా ఆఖరికి చావు తప్పేదికాదు. అయితే నావంటివాణ్ణయితే అంగుకోక సుళువు చేద్దును. అందరికీ తెలిసేలాగ ఆత్మహత్యా ప్రయత్నంచేసి ఆ నేరానికి జెయిలులో పడడం—అప్పుడు ఆకలిగొడవ మరి ఉండదుకదా? దొంగతనాలూ, దోపిడ్లూ, హత్యలూ మొదలయినవిచేసిన నేరస్థులకు ఉండేపాటి రక్షణ బైటఉండే నిరుద్యోగులకు లేదు. ఏం, హనుమంతరావ్, ఇదీ అసందర్భమయిన ఆశ్చర్యాంతం అనే అంటావా? అనినా, నువ్వేంచెయ్యగలవు నేనేం చెయ్యగలను, జీవితం అటువంటిది."

ఇవాళ మరి మన కథకుడు వచ్చేట్టులేదు, నేను పోతాను. అయితే కథ పొంతం చెప్పకుండా పోవడం సబబుకాదు; వాడు ఏదో డిస్పెన్సరీలోనుండిదొంగిలించితెచ్చినఆసీసాలోని విషం అతి బలహీనమయినది కావడం మూలాన యిద్దరూ బ్రతికారు - మీకెవళ్లకయినా అనుమానంగా ఉంటే అతని ఎడ్రసిస్తాను రాసి కనుక్కోండి, అంటూ బైటికి వచ్చేశాడు రాధాకృష్ణ. ★